## రైతులను నిండా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం..




## గుటోజు శ్రీనివాస చారి విశిష్ట సేవలకు "పురోహిత దిగ్గజ" అవార్డు





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 265 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- ఆదివారం 21 సెప్టెంబర్ 2025


### ఐదేళ్లలో కోటి మంది మహిళలను

# కోటీశ్వరులను చేస్తాం

- అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం
- ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో భరోసా
- వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
- మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క మిగతా2లో...



# చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

## కోర్టు భవనాలు, మౌళిక వసతులపై చర్చ

**హైదరాబాద్,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

### విదేశాలపై ఆధారపడడమే

# పెద్ద తప్పు

అదే మనకు అతిపెద్ద శత్రువు

విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం

ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక



**గాంధీనగర్,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను మిగతా2లో...

### దిగ్గజ సంస్థలకు

# శరాఘాతం

ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ




### యువత ఆకాంక్షలు విస్మరిస్తే

# తస్మాత్ జాగ్రత్త

- ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు: కెటిఆర్ హెచ్చరిక






## వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

**న్యూఢిల్లీ, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంతకం మిగతా2లో...

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు
- 23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్‌ను భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి చేసిన సేవలను గుర్తించి మోహన్ లాల్‌ను దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే మిగతా2లో...

## 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్‌ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు- గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు- విలువ ఉంటు-ందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహిళా ప్రయాణికురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు, మత్తుపదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదు చేశారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు




## రాష్ట్రంలో 9 గుర్తింపులేని రాజకీయ పార్టీలు రద్దు




**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**

రాష్ట్రంలో 9 రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం రద్దు చేసింది. రాష్ట్రంలో నమోదైన 9 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను(రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీ.. ఆర్‌యుపిపి) రద్దు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. చట్టపరమైన నిబంధనలు పాటించకపోవడంతో డీలిస్టింగ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పార్టీలన్నీ నమోదు అయినప్పటికీ గుర్తింపు పొందలేదని, ప్రజాస్వామ్య ప్రతినిధుల చట్టం- 1951 ప్రకారం తప్పనిసరి నివేదికలు, లెక్కలు సమర్పించక పోవడంతో ఎన్నికల సంఘం వాటిని రద్దు చేసిందని సుదర్శన్ రెడ్డి వివరించారు. రద్దయిన పార్టీలు ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి,

మిగతా2లో...

## వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం

తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం

కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు



# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించు కొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైం దని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# దిగ్గజ సంస్థలకు శరాఘాతం

● ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ

**వాషింగ్టన్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హెచ్-1బీ వీసా కోసం కలలు కంటోన్న భారతీయుల నెత్తిన మరో బాంబు పేల్చారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ఈ పరిణామం భారతీయులపై తీవ్ర ప్రభావమే చూపించనుంది. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు అత్యధికంగా హెచ్-1బీ వీసాల తోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. అటు అగ్రరాజ్య కంపెనీలు కూడా ఈ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ 30 వరకు.. అమెరికా జారీ చేసిన మొత్తం హెచ్-1బీ వీసాల్లో అత్యధికంగా అమెజాన్ దక్కించుకుంది. ఇక, ఈ జాబితాలో భారత్‌కు చెందిన టీసీఎస్ రెండో స్థానంలో ఉంది. ఇన్ఫోసిస్, విప్రో, -టె-క్ మహీంద్రా వంటి భారతీయ సంస్థలు కూడా ఉన్నాయి.ఈ విధానంతో ఆయా కంపెనీలు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ఐటీ కంపెనీలకు ఒక ఛాలెంజ్ అని గ్లోబల్ ట్రీ- కెరియర్స్ డైరెక్టర్, విదేశీ విద్యారంగ నిపుణుడు ఆలపాటి శుభకర్ అన్నారు. చిన్న టెక్ కంపెనీలకు ఇది పెనుభారంగా మారనుందని తెలిపారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు ఈ విధానం లాభం చేకూరుస్తుందని అదే సమయంలో తక్కువ ప్రతిభ గల ఉద్యోగులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయన్నారు.

# వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

అవార్డు అందుకోనున్నారు. సెప్టెంబర్ 23న 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవంలో మోహన్ లాల్‌ను సైతం భారత ప్రభుత్వం దాదాసాహెబ్ పురస్కారంతో సత్కరించబోతోంది. ఇక నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా మలయాళ చిత్రసీమలో తనదైన ముద్ర వేశారు మోహన్ లాల్. ఆయన గత ఏడాది 'బారోజ్' మూవీతో దర్శకుడిగా మారారు. దీనిని త్రీడీలో ఆయన తెరకెక్కించారు. 'ఎంపురాన్' లాంటి భారీ యాక్షన్ సినిమాలనే కాకుండా%߹% 'తుడరుమ్' లాంటి మీడియం బడ్జెట్ చిత్రంలోనూ ఆయన నటించారు. ఇటీవల విడుదలైన 'కన్నప్ప'లోనూ మోహన్ లాల్ అతిథి పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించారు. ఆయన నటించిన పాన్ ఇండియా మూవీ 'వృషభ' దీపావళికి వివిధ భాషల్లో విడుదల కానుంది. అదేవిధంగా మోహన్‌లాల్ నటిస్తున్న పేట్రియాట్ మూవీ సెట్స్‌పై ఉండగా, 'దృశ్యం -3' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను జరుపుకుంటోంది. ఇక మోహన్‌లాల్ ఇప్పటివరకు 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. పలుసార్లు ఫిలింఫేర్ అవార్డులు, కేరళ రాష్ట్ర అవార్డులను ఆయన దక్కించుకున్నారు. సినీ రంగానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులను మోహన్‌లాల్‌కు అందజేసింది. ఇప్పుడు అత్యున్నత పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఆయనను ఎంపికచేశారు.

# వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం



**హైదరాబాద్, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించనుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి-టె-న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు.ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. . దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ మోదీ సర్కారు పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల విషయంలో ప్రధాని మోదీ వైఖరి సరిగా లేదు.అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవన్నారు.

# రాష్ట్రంలో 9 గుర్తింపులేని రాజకీయ పార్టీలు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలకు చెందినవే. వీటిలో నాలుగు పార్టీలు హైదరాబాద్‌కు, మరో నాలుగు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాకు, ఒకటి భద్రాద్రి - కొత్తగూడెం జిల్లాకు చెందినది. ఈ పార్టీలను రద్దు చేసినట్లుగా జిహెచ్ఎంసి కమిషనర్ హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారితోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించామని తెలిపారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కాపాడటమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రద్దయిన పార్టీల్లో ఆల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా బిసి ఒబిసి పార్టీ, బిసి భారత దేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజా పార్టీ, లోక్ సత్తా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి, తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ ఉన్నాయి.**10 పార్టీలకు నోటీసులు.. గుర్తింపు రద్దు హెచ్చరిక** రాష్ట్రంలో నమోదైన 10 గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు(ఆర్‌యుపిపి) షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వాటి కార్యకలాపాలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అక్టోబర్ 10లోపు సమాధానం ఇవ్వకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. సెప్టెంబర్ 19న ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకే ఈ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను నోటీసులు అందజేయాలని, జాతీయ-స్థానిక పత్రికలలో ప్రచురణతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు నిర్దిష్ట ఫార్మాట్‌లో సవివరమైన నివేదికలు తయారు చేసి, ఈ పార్టీలు కొనసాగించాలా లేదా గుర్తింపు రద్దు చేయాలా అన్న దానిపై స్పష్టమైన సిఫారసులు ఇవ్వాలని సిఇఓ ఆదేశించారు. **నోటీసులు అందుకున్న పార్టీలు** బహుజన రాష్ట్రమ్ సమితి (హైదరాబాద్),ఇండియన్ రక్షక నాయకుడు పార్టీ (నారాయణపేట),జై మహా భారత్ పార్టీ (జోగులాంబ గద్వాల్),జై స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి),మజ్లిస్ మార్కజ్- ఏ-సియాసీ పార్టీ (హైదరాబాద్),నవ ప్రజా రాజ్యం పార్టీ (ఆదిలాబాద్),న్యూ ఇండియా పార్టీ (పెద్దపల్లి),ప్రజా స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి),శ్రమజీవి పార్టీ (మేడ్చల్-మల్కాజిగిరి),తెలంగాణ ఇంటి పార్టీ (నల్గొండ)

# ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ-న్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోంది. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించింది. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసింది. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోంది. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోంది. మహిళలు ఇకపై మోసపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మహిళా సంఘం ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా నిలబెడతాం. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది, దేశం బలంగా ఉంటుంది. కాబట్టి మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని సీతక్క అన్నారు.

# కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

**కొత్త పార్టీపైనా ఇప్పడే నిర్ణయం తీసుకోలే**

**ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను హెచ్చరించా**

**ఆల్మట్టిపై సిఎం పెదవి విప్పాల్సిందే**

**రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే**

**మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్,20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నారేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటీ పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమ వుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వ రు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.

# యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

**ప్రభుత్వలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు: కెటిఆర్ హెచ్చరిక**

**హైదరాబాద్,20 (పిసిడబ్ల్యూ న్యూస్):** యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ-పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపో యిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.

# శ్రీనివాస్ తిపిరిశెట్టికి గౌరవ డాక్టరేట్.!

**వరంగల్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** న్యూ ఢిల్లీకి చెందిన ప్రపంచ సంప్రదాయ, పరియావరణ పరిరక్షణ సేవా సంస్థ (డబ్ల్యూ సి ఎ ఈ పి సి) వారు శ్రీనివాస్ తిపిరిశెట్టికి గౌరవ డాక్టరెట్ అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డు ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా శనివారం రోజున అందుకున్నారు.ప్రపంచ సంప్రదాయ, పరియావరణ పరిరక్షణ సేవా సంస్థ,(డబ్ల్యూ సి ఎ ఈ పి సి) ద్వారా ప్రతి సంవత్సరం సామజిక సేవా రంగాల్లో సేవా దృక్పథంతో కార్యక్రమాలు చేయు వివిధ సామజిక ఉద్యమ నాయకుల సమాచారం సేకరించి, సామజిక ఉద్యమ నాయకులకు సమాచారం ఇచ్చి ఉద్యమకారులు పూర్తి వివరాలు సంస్థ నియమాల ప్రకారం పంపమని కోరుతారు. ఇలా పలు విభాగాల నుండి దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ సామజిక ఉద్యమ నాయకులు పంపిన దరఖాస్తులను పరిశీలన చేసి సంస్థ నియమాల ప్రకారం సేవలు చేసిన సామజిక ఉద్యమకారులకు సంస్థ ద్వారా గౌరవ డాక్టరేట్స్ అవార్డును ప్రకటించటం జరుగుతుందని డబ్ల్యూ సి ఎ ఈ పి సి తెలిపారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్రము నుండి శ్రీనివాస్ తిపిరిశెట్టి చేసిన సేవలు ఆధారాలతో వారికి అందజేశారు. ఈ దరఖాస్తును పరిశీలన చేసిన సంస్థ 2025 సంవత్సరమునకు తెలంగాణ రాష్ట్రము నుండి శ్రీనివాస్ తిపిరిశెట్టి గత 25 సంవత్సరముల నుండి వివిధ సామజిక రంగాల్లో చేసిన సామజిక సేవలు గుర్తించి అట్టి సేవలు సంస్థ నియమాలకు అనుకూలంగా ఉన్నందున గౌరవ డాక్టరెట్ అవార్డు 2025ను ఇస్తున్నట్టు 28 ఆగస్టు 2025 రోజు ప్రగటించారు. సమాచారాని శ్రీనివాస్ తిపిరిశెట్టికి ఇచ్చి నేరుగా న్యూ ఢిల్లీ రావాలసిందిగా కోరారు. సమయ భావం వల్ల సంస్థ కార్యాలయం వెళ్లలేని వారికి నేరుగా పోస్ట్ ద్వారా తమ నివాసానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ తిపిరిశెట్టి మాట్లాడుతూ గత 25 ఏండ్లుగా చేసిన సామాజిక సేవను గుర్తించి గౌరవ డాక్టరెట్ అవార్డు 2025కు నన్ను ఎంపిక చేసి అవార్డు ఇచ్చిన ప్రపంచ సంప్రదాయ మరియు పరియావరణ పరిరక్షణ సేవా సంస్థ న్యూఢిల్లీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ డాక్టరెట్ అవార్డును నేడు ఈటల రాజేందర్ ఎంపీ మల్కాజిగిరి చేతులమీదుగా తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని శ్రీనివాస్ అన్నారు. గౌరవ డాక్టరెట్ అవార్డు 2025 పొందిన శ్రీనివాస్ తిపిరిశెట్టి కు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.




# ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు





**ములుగు సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని శ్రీ వివేకానంద హై స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, ప్రేమలత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యా యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థినులు అందంగా అలంకరించిన బతుకమ్మలను తయారు చేసి, సంప్రదాయ గీతాలు పాడుతూ ఆటలు, నృత్యాలతో సందడి చేశారు. పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ పండుగ ఆచారాలు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ అందరూ ఆనందంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ పండుగ ద్వారా ఐక్యత, ఆనందం, సౌభ్రాతృత్వం పెంపొందు తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ వేడుకలో విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొని బతుకమ్మసంబరాలను రంగుల మేళవింపుగా మార్చారు.





# స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి: గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ..

**నర్సంపేట సెప్టెంబర్ 20,(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ‘ సేవా పక్షం’ కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి మండలం 75 వ బూత్ లో మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని బీజేపీ నాయకులతో కలిసి ఆయన పిచ్చి మొక్కలను తొలగించి,చీపురు పట్టి శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు. ప్రజలందరూ



స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ - సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు %-% ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు.”ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, భూక్యా మైభూ,కోశాధికారి మురికి మనోహర్, కార్యదర్శి మర్రి నాగరాజు,యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి,ఓరుగంటి రాజు, ములుక రాజేష్,ఓదెల అశోక్,సమ్మయ్య, క్రాంతికుమార్, నాగపూరి సాగర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే సేవా.... ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలి



**• బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**

**నర్సంపేట సెప్టెంబర్ 20(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ‘ సేవా పక్షం’ కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మరియు జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా నర్సంపేట లోని సర్వాపురం హనుమాన్ టెంపుల్ బూత్ నెంబర్179 నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో సర్వాపురం పరిసర ప్రాంతాలలో గల హనుమాన్ టెంపుల్ లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ పట్టణ నాయకులతో కలిసి చీపురు పట్టి హనుమాన్ గుడి ప్రాంగణంలో శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ప్రధాని మోడీ గారు భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. లిసబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు %-% ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు. మోడీ దృష్టి, దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించింది. ఆయన నాయకత్వంలో దేశం సాధించిన విజయాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం. మేము కూడా మోడీ ఆశయాలను అనుసరించి ప్రజాసేవలో కొనసాగుతాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ ,బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నియోజకవర్గ యువ మోర్చా మాజీ కన్వీనర్ మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, వరంగటి రాజ్ కుమార్ సీనియర్ నాయకులు కొనుగోటి రవీంద్ర చారి, ముత్యాము శ్రీనివాస్ , మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుటోజు శ్రీనివాస చారి విశిష్ట సేవలకు “పురోహిత దిగ్గజ” అవార్డు



**వరంగల్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగరానికి చెందిన గుటోజు శ్రీనివాస చారి సేవలకు “పురోహిత దిగ్గజ” అవార్డు ను అందజేశారు. విల్లుపురం (తమిళనాడు) కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్ అండ్ స్పిరిట్యుయల్ ఆస్ట్రోలజర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో “6వ ఇంటర్నేషనల్ స్పిరిట్యుయల్ ఆస్ట్రోలాజికల్ కాన్ఫరెన్స్, ఐకానిక్ అవార్డ్స్ తెలంగాణ - 2025” శనివారం రోజున వరంగల్ నగరంలోని పుష్పరాజ్ కన్వెన్షన్స్ హాల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్‌కు చెందిన ప్రముఖ వాస్తు పురోహితులు గుటోజు శ్రీనివాస చారి చేసిన విశిష్ట సేవలకు గాను “పురోహిత దిగ్గజ” బిరుదుతో సత్కరించారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జె. విశ్వనాథన్ చేతుల మీదుగా అందుకున్నారు. వరంగల్ నగరంలోని ప్రముఖ పండితుల సమక్షంలో గుటోజు శ్రీనివాస చారి కి శాలువా కప్పి, సన్మానించారు.

# రైతులను నిండా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం..

**• మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**నడికూడ, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి అన్నంపెట్టే రైతన్నలను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ఛీ కొడుతున్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన రైతు కళ్యాణపు రాజమొగిలి(రవి) యూరియా కోసం వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనగా తీవ్రగాయాలపాలై హనుమకొండలోని ప్రయివేటు హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్న ఆయనను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. రవి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని విమర్శించారు. పులిగిల్ల గ్రామానికి చెందిన రైతులకు వరికోలు గ్రామంలో టోకెన్లు ఇవ్వడమేంటి..అక్కడ టోకెన్ తీసుకొని పరకాలలో సొసైటీలో యూరియా ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ఎలాగైనా పంటలను దక్కించుకోవాలనే ఆరాటంతో యూరియా కోసం బయలుదేరిన రైతులను రోడ్డు ప్రమాదాలపాలై ప్రాణాలు కోల్పోతున్న మొద్దు నిద్రలో ఈ ప్రభుత్వం ఉన్నదని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి సంఘటలకు తావులేదన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచిన ఘనత కేసిఆర్ గారిదన్నారు. రైతులెవరూ అధైర్య పడొద్దని, ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి యూరియా తెచ్చుకుందామని అన్నారు. మీకు అండగా బిఆర్ఎస్ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి ఉసురు తగులుతుందని అన్నారు. పరకాల ఆర్టీసీ డీఎం,అగ్రికల్చర్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే ప్రమాదంలో కాలువిరిగిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరోరా డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**కేయూ క్రాస్ రోడ్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ లోని అరోరా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో బతుకమ్మ పాటలతో వారు చేసిన న ృత్యాలు చూపులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రఘోత్తం రెడ్డి,డైరెక్టర్ ప్రణవ్ రెడ్డి,ప్రిన్సిపాల్ ఎన్ రజిని, అధ్యాపకులు అశోక్, సతీష్, సంతోష్ రమేష్, సుమలత, జమాల్, మహేష్, నవీన్ రాజ్,శ్రీనివాస్ , రత్నాకర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండు,బస్సు డిపోలను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట సెప్టెంబర్ 20,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో,జల్లి,నెక్కొండ బస్టాండ్లను ఆర్ఎంతో కలిసి పరిశీలించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఉదయం నర్సంపేట పట్టణంలోని బస్టాండ్ డిపో,బస్సు డిపోకు సంబంధించిన ఖాళీ స్థలాలను వరంగల్ ఆర్టీసీ ఆర్ఎం విజయ్ భాను తో కలిసి పరిశీలించి రోడ్డుపైన అభ్యంతరకరమైనటువంటి షాపులను వెనుకకు జరపడంతో పాటు ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు ప్రజలకు అంతరాయం లేకుండా రవాణా సౌకర్యం ఉండేందుకు కావలసిన ఏర్పాట్లు అదనపు గదుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేసినందుకు పరిశీలించడం జరిగింది వీటితోపాటు చెన్నారావుపేట మండలం జల్లిలో బస్టాండ్ నెక్కొండ బస్టాండు ప్రాంతాలను పరిశీలించి అతి త్వరలో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికే సర్కార్ పెద్దపీట..







**ఇల్లంతకుంట,సెప్టెంబర్20(పీసీడబ్ల్యూ న్యూస్):** 19 మందికి కళ్యాణ లక్ష్మి,51 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సంక్షేమ పథకాల అమలులే రాష్ట్ర ప్రభుత్వం పేదలకే పెద్దపీట వేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం ఆయన ఇల్లంతకుంట మండల పరిషత్ సమావేశమందిరంలో 19 మందికి కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులతోపాటు 51 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదలకు ఉద్దేశించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. అంతేకాకుండా పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. అలాగే ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థికంగా కొంత చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఆయన వివరించారు. గతంలో మాదిరిగా సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి లేదని, త్వరితగతిన ఆర్థిక సహాయాల మంజూరవుతున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పవ వరకు 19 పర్యాయాలు చెక్కులు పంపిణీ చేశామని ఆయన వివరించారు. 19వ విడుతలో ఇల్లంతకుంట మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు 15.28 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేసినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల తహశీల్దార్ ఫారుఖ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.శశికళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య యాదవ్, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, కోలాపురి అంతగిరి,రజనీకాంత్, వీరేశం, వెంకటరెడ్డి, తీగల పుష్పలత, జ్యోతి, మామిడి రాజు, నేరెళ్ల విజయగౌడ్, అమర్, యాశ్వాడ తిరుపతి, గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## బోర్ వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...

**కరీంనగర్,సెప్టెంబర్20(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ రేకుర్తి 20 వ డివిజన్ లోని గల శ్రీ అపర్ణ అమృతేశ్వర మహా శివాలయంలో శనివారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ బోర్ వేయించారు . ఇటీవల దేవాలయ అవసరాల కోసం బోరు వేయించాలని ఆలయ కమిటీ బాధ్యులు బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆలయ అవసరాల కోసం, భక్తుల సౌకర్యార్థం బండి సంజయ్ బోర్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, అధ్యక్షులు, కమిటీ సభ్యులు, స్థానిక బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సైతం పదివేల రూపాయల పండుగ అడ్వాన్స్ ఇవ్వాలి

**- లక్ష రూపాయల జీతం పొందే కార్మికులకు 25వేల అడ్వాన్స్ ఇస్తూ కాంట్రాక్ట్ కార్మికులకు మొండి చేయి చూపడం సరైనది కాదు.**

**- కాంట్రాక్ట్ కార్మికులకు పండుగ లేదా వాళ్ల సంస్థలో భాగం కాదా**

**- PSCWU TUCI రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్.**



**గోదావరిఖని,సెప్టెంబర్20(పీసీడబ్ల్యూ న్యూస్):** సింగరేణి యాజమాన్యం పర్మినెంట్ కార్మికులకు దసరా అడ్వాన్స్ 25 వేల రూపాయలు ఇవ్వడానికి సర్క్యులర్ జారీ చేసింది. కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రం మొండి చేయి చూపింది. లక్షలు జీతం పొందుతున్న పర్మినెంట్ కార్మికులకు 25వేల రూపాయలు పండగ అడ్వాన్స్ ఇస్తూ కాంట్రాక్ట్ కార్మికులకు మొండి చేయి చూపడం సరైనది కాదు. పర్మినెంట్ కార్మికులకు ఇవ్వడంలో మేము వ్యతిరేకం కాదు వారికి కూడా 50 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ చెల్లించాలి. కాంట్రాక్ట్ కార్మికులకు పదివేల రూపాయల పండుగ అడ్వాన్స్ చెల్లించి ప్రతినెల కొంత మొత్తాన్ని కటింగ్ చేసుకోవాలని తింగవేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం. కాంట్రాక్ట్ కార్మికులు కూడా సింగరేణి సంస్థ లో భాగమేనని యాజమాన్యం గుర్తించాలి. వారితో మాకు సంబంధం లేదన్నట్టుగా యాజమాన్యం వ్యవహరించడం పట్ల తీవ్ర అభ్యంతరాన్ని నిరసనను వ్యక్తం చేస్తున్నాము. సింగరేణిలో పర్మనెంట్ గుర్తింపు సంఘంగా ఉన్న AITUC కాంట్రాక్ట్ కార్మికులకు అడ్వాన్స్ ఇప్పించడంలో పల్లెత్తు మాట కూడా మాట్లాడకపోవడం పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాము. ప్రతి ఏటా పర్మినెంట్ కార్మికులతో పాటు శ్రమించి సమస్త అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించడం సరికాదని, వారికి కూడా పండుగ ఉంటుందని గమనించి వారికి సైతం పదివేల రూపాయల దసరా అడ్వాన్స్ను చెల్లించే విధంగా చైర్మన్ శ్రీ బలరాం నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్...





**ఇల్లంతకుంట,సెప్టెంబర్20(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగాన్ని కోరారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఇల్లంతకుంట మండలంలోని నరేడిపల్లి, తాళ్లపల్లి,ముస్కానిపేట,సిరికొండ గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వెంటనే రోడ్ల మరమ్మతు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సత్వరమే మరమ్మత్తు పనులు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆయా రోడ్ల మరమ్మత్తు పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సిరికొండ గ్రామంలో అసైన్డ్ భూములను 45 మంది ఎస్సీలకు నివేశన స్థలాలుగా కేటాయిస్తే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పగా, అందుకు కలెక్టర్ అంగీకరించారు. ఈ పర్యటనలో ఇల్లంతకుంట మండల తహసీల్దార్ ఫారుఖ్, ఎంపీడీవో శశికళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య యాదవ్, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, కోలాపురి అంతగిరి,రజనీకాంత్, వీరేశం, వెంకటరెడ్డి, తీగల పుష్పలత, జ్యోతి, మామిడి రాజు, నేరెళ్ల విజయగౌడ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 6లోపు మైనార్టీలు దరఖాస్తులు సమర్పించాలి

**-జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మైనారిటీల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్న సహారా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకాల క్రింద అందించనున్న సహాయం కొరకు జిల్లాలోని అర్హులైన మైనార్టీ మహిళలు, ఫకీర్, దూదేకులు అక్టోబర్ 6లోపు https://tgobmms.cgg.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం క్రింద వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాథలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు సహాయం, రేవంతన్నా కా సహారా పథకం క్రింద ఫకీర్, దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ అందజేయనున్నట్లు, ఇతర వివరాలకు 9704003002 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీల కొరకు రెండు కొత్త పథకాలను ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వం..

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీల కొరకు రెండు కొత్త పథకాలను ప్రారంభించింది. 1.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50,000 సాయం. 2.రేవంతన్నా కా సహారా మిస్కీన్ల కోసం ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి 1.00 లక్ష విలువ తో వాహనాల పంపిణి.కావున అర్హత కలిగిన మైనారిటీ మహిళలు మరియు ఫఖీర్, దుదేకుల వారు తమ ఆన్ లైన్ దరఖాస్తులను tgobmms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా సమర్పించగలరనీ. ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించడానికి అక్టోబర్ 6వ చివరి తేదని, ఈ సదవకాశాన్ని మైనారిటీ మహిళలు మరియు ఫఖీర్, దుదేకుల వారు సద్వినియోగ పర్చుకోగలరని తెలియపరచనైనది.మరిన్ని వివరములకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము, కరీంనగర్ జిల్లా, రూమ్ నెం 108,1వ అంతస్తు కలెక్టర్ బిల్డింగ్ నందు సంప్రదించ వలసినదిగా కోరనైనదనీ, కరీంనగర్ టౌన్ సవరన్-స్ట్రీట్, ఎంఐఎంఐఎం ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, సామాజిక కార్యకర్త, అన్నమల్ల సురేష్ తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఇవ్వాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డ శంకర్**



**చిట్యాల సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో చిట్యాల గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ హాజరై మాట్లాడుతూ పంచాయతి కార్యదర్శి కారోబారు సదానందంకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులతోని యుద్ధం చేస్తుందని 22 నెలలు నుండి పింఛన్లు పెంచకపోవడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పింఛన్లు పెంచి ఇవ్వాలని లేకపోతే స్థానిక ఎన్నికల్లో చిత్తుగా వృద్ధులు వికలాంగులు వితంతువులు ఓడిస్తారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పింఛన్లు పెంచి ప్రభుత్వం ఆదుకోవాలని లేకపోతే దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేసి సాధించేవరకు వదిలిపెట్టబోమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు వితంతువులు విజయమ్మ సరోజన మనమ్మ కొమురయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల పెన్షన్ 6000కి పెంచాలని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష

**6 గ్యారంటీ పథకంలో భాగంగా 24.85 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వికలాంగుల పెన్షన్ రూ 6000 లకు పెంచాలని, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష నిర్వహించి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000లకు, వృద్ధులు, వితంతువులతో పాటు మిగతా చేయూత పెన్షన్స్ 2016 నుండి 4000 లకు పెంచుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతుంది. కానీ పెన్షన్ పెంపు కోసం ఎలాంటి చర్యలు తీసుకువడం లేదు. పెన్షన్ పెంచకుండానే ప్రస్తుతం ఇస్తున్నా పెన్షన్స్ లలో 1.92 లక్షల మంది పెన్షన్స్ 21 నెలల కాలంలో రద్దు చేశారు. 2023 డిసెంబర్ నెలలో ప్రజాపాలన పేరుతో కొత్త పెన్షన్స్ కోసం ప్రభుత్వం లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తే 24.85 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. 21 నెలల నుండి కొత్త పెన్షన్స్ కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదు. పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 21 నెలల నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. 2025-26 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ప్రభుత్వం చేయూత పెన్షన్స్ కోసం అవసరమైన నిధులు కేటాయించలేదు.పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమలో డివిజన్ అధ్యక్షులు జయలక్ష్మి, కార్యదర్శి కుమ్మరి నర్సిములు,మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు పి మేరీ,సత్యనారాయణ, చెన్నారెడ్డి, అంజమ్మ, ధనలక్ష్మి, శ్రీకాంత్, ఈసాక్, మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే దొంతి సహకారంతో కరెంటు కష్టాలకు మోక్షం





**నర్సంపేట సెప్టెంబర్ 20,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలం నాజీతండాలో గతంలో సుమారు 50 సంవత్సరాల క్రితం ఉన్నటువంటి విద్యుత్ తీగలు కిందికి వేలాడి ప్రజలకు ఇబ్బంది కలగజేస్తున్నందున, ఈ సమస్యను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, గసహకారంతో ప్రియతమ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దృష్టికి నాజి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .మోహన్ నాయక్, సురేష్ నాయక్, హరిలాల్ నాయక్ ఆధ్వర్యంలో. మనవి చేయగా ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. స్పందించిన విద్యుత్ శాఖ వారు తండాలో ఉన్న విద్యుత్ సమస్యను పరిశీలించి నూతన పోల్స్. మిడిల్ పోల్స్, డ్యామేజ్ పోల్స్, అదనపు పోల్స్ తో పాటు మరొక 30కేవీ డిటిఆర్ పంపిణీ చేయడానికి అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రియతమ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నాజీ తండా విద్యుత్. సమస్యను పరిష్కరింప చేస్తున్నందుకు. నాజీ తండా ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

## సిపిఐ జాతీయ మహాసభలకు ఖమ్మం ప్రతినిధులు

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పంజాబ్ లోని మొహలీలో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ 25వ మహాసభలకు ఖమ్మం జిల్లా ప్రతినిధి వర్గం శనివారం బయలుదేరి వెళ్లింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలో వీరంతా చండీఘర్ మహాసభలకు ప్రతినిధులుగా వెళ్లారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్ కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు ప్రతినిధి బృందంలో ఉన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో వీరు పాల్గొననున్నారు.



# మంజీర హై స్కూల్‌లో ఘనంగా నిర్వహించిన దసరా,బతుకమ్మ పండుగ సంబరాలు

● ముఖ్య అతిథిగా హాజరైన గడీల శ్రీకాంత్ గౌడ్ ● సాంస్కృతిక నృత్యాలతో అలరించిన చిన్నారులకు అభినందనలు తెలిపిన గడిల ● సంవత్సర కాలంలో వచ్చే ప్రతి పండుగను దాని ప్రత్యేకతను విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వీక్షించిన గడిల







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ ముత్తంగి గ్రామ పరిధిలోని మంజీరా హై స్కూల్ లో దసరా సంబరాలు ఘనంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఒక్కరికి దసరా బతుకమ్మ, దేవి నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.మంజీర హై స్కూల్ డైరెక్టర్ జగన్ మోహన్ గత 37 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తీర్ణులను చేశారని తాను కూడా ఇక్కడే చదువుకున్నానని గుర్తుచేశారు.విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను అలవరుచుకునే విధంగా ఇంత చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పాఠశాల యాజమాన్యానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.సంవత్సర కాలంలో ఎన్ని పండుగలు ఉంటాయో వాటన్నిటికీ సంబంధించిన స్టాల్స్ ను ప్రతి పండుగకు ఉండే ప్రత్యేక వంటకాలను కూడా ప్రతి ఒక్కరికి కనులకు కట్టినట్టు ఏర్పాటు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉప సర్పంచ్ శోభ కృష్ణారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇస్నాపూర్ తాజా మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి.అనంతరం విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి వారిని ఉత్తేజపరిచారు.విద్యార్థులతో కలిసి బతుకమ్మ దసరా పండుగల విశిష్టతను వివరించి వారితో పాల్పంచుకున్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆ దుర్గామాత ఆశీస్సులు మీకు ఎప్పటికీ ఉండాలని పైసలు బాగా చదువుకునే విధంగా మిమ్మల్ని ఆశీర్వదిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలు తొలగించి కాలనీలను రక్షించాలి

● యదేచ్ఛగా చెరువులు కబ్జా చేసిన కబ్జా కోర్లు

● నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని కాలనీలు నీట మునిగాయి. ఇటీవల కొరిసిన అతి భారీ వర్షాలకు ముత్తంగి చెరువు నిండి ఆ నీరు కాలనీలో ప్రవహించడం వల్ల జలమయమయ్యాయని అన్నారు. కబ్జాలను తొలగించి కాలనీలను కాపాడాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది. ప్రతీ వర్షాకాలంలో కాలనీవాసులు ఇదే సమస్య ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. కానీ దీనిపై సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు కనీసం స్పందిచకపోవడం భాధాకరమని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటిపునాదులు, వాహనాలు పాడవడంతో పాటు ఈ నీటి ప్రవాహము కారణంగా విషజ్వారాలు ప్రభలుతున్నాయని అన్నారు. కోట్లాది రూపాయల పన్నుల వసూలుచేస్తున్నా కాలనీల అభివృద్ధి విస్మరించడం సరికాదని, సి.ఎస్.ఆర్ నిధులు ఉపయోగించయినా వరద నీటికి శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని మెట్టుశ్రీధర్ పేర్కొనడం జరిగింది.

# బతుకమ్మ పాట సిడి ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**చిట్యాల సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వర్ధమాన గేయ రచయిత దాసారపు నరేష్ రచించిన మహారాణి బతుకమ్మ పాటను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు క్యాంపు కార్యాలయంలో సిడి ఆవిష్కరణ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నరేష్ ఎన్నో సామాజిక ఉద్యమ గీతాలు రాస్తూ ప్రజల మన్నలను పొందుతున్నాడని,తెలంగాణలో బతుకమ్మ పండుగ చాలా విశిష్టమైనదని పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మనదని ప్రపంచంలో ఎక్కడ లేదని తెలంగాణలో పండుగ వస్తే ఆనందంతో ఆడబిడ్డలు మెరిసిపోయే అంబరాన్ని తాకే సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారుఈ పాట MN SONGS యూట్యూబ్ ఛానల్ లో చూడవచ్చని చెప్పారుఈ కార్యక్రమంలో నటులు జన్న యుగేందర్,గాయకులు పుల్ల ప్రతాప్, మిట్టపల్లి బాలు,దొగ్గెల దేవేందర్,గేయరచయిత బానోతు రాజునాయక్ పాల్గొన్నారు

# రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందించి, పంటలకు మద్దతు ధర ప్రకటించాలి

- అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి




**నర్సంపేట సెప్టెంబర్ 20,(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వలన రైతాంగం, వ్యవసాయరంగం పూర్తి సంక్షోభంలో కూరుకుపోతున్నదని అఖిల భారత ఐక్య రైతు సంఘం( ఏఐయుకెఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి అన్నారు.శనివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఏఐయుకెఎస్ ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన యూరియా ను వెంటనే అందించి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ డివిజనల్ ఆఫీస్(ఏ.డి.ఏ)లో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు రైతంగం పట్ల పక్షపాత ధోరణిని అనుసరించకుండా కక్షపూరిత వైఖరిని అనుసరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రానికి 9.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమండగా, 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయడంతో మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందన్నారు. దీంతో రైతులు తెల్లవారుజామున నుండి ఆగ్రో, గ్రోమోర్ సెంటర్లు, పిఎసిఎస్, రైతు వేదికల ముందు గంటల తరబడి క్యూ లైన్ లలో నిలుచొని స్పృహ తప్పి పడిపోతున్నారని తెలిపారు.పంటలకు చిరు పొట్ట దశలో వేయాల్సిన యూరియా సరైన సమయానికి అందించకపోవడంతో పంట దిగుబడి పూర్తిగా దెబ్బతిని పెట్టిన పెట్టుబడులు రాక, రైతాంగం చేసిన కష్టం వృధాగా మారి, ఆర్థికంగా అప్పుల పాలయ్యే పరిస్థితులు పాలకవర్గాలు కల్పిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతంగం పట్ల ఆడుతున్న రాజకీయ క్రీడలో కష్టపడి పనిచేసే రైతుల పరిస్థితి అధోగతి పాలవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం అమెరికా, ఇంగ్లాండ్ దేశాలతో పరస్పర వాణిజ్య ఒప్పందాల పేరుతో చేసుకున్న ఒప్పందం వలన పత్తి పంట పై 11% దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడంతో, టెక్స్టైల్ మిల్లుల యజమానులు అమెరికా ఇంగ్లాండ్ దేశాల నుండి విరివిగా పత్తిని దిగుమతి చేసుకుంటూ న్నారని, దీంతో దేశంలో పత్తి నిలువలు పేరిగిపోయి, రైతులు పండించిన పత్తికి సరైన ధర లేక దేశ రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు అవసరమైనంత యూరియా ను వెంటనే పంపిణీ చేయాలని, అమెరికా ,భారత్ పరస్పర వాణిజ్య ఒప్పందంలో భాగంగా పత్తిపై ఎత్తివేసిన 11% సుంకాన్ని పునరుద్ధరించాలని, పత్తి పంటకు కనీసం మద్దతు ధర క్వింటాకు 10075/- రూపాయలు గా నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి, అన్ని రకాల పంటలకు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పోడు భూములు సాగు చేసుకుంటున్నా ఏజెన్సీ ప్రాంత రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి వరదల వలన నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం అందించాలని, పంటలన్నింటికీ ఫసల్ బీమా యోజన వర్తింప చేసి, భీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కోశాధికారి ధార లింగన్న, జిల్లా నాయకులు సింగన బోయిన కట్టన్న, అడ్డూరి రాజు, జవహర్ లాల్ , గణిపాక సుధాకర్ పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత, సంక్షేమమే లక్ష్యం

● కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

● మున్సిపల్ వర్కర్స్ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపల్, కార్పోరేషన్లో పనిచేస్తున్న స్టాఫ్, అవుటసోర్సింగ్ వర్కర్స్ ఉద్యోగ భద్రత,సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) పనిచేస్తుందని రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు. సంక్షేమం, హక్కుల కోసం సంఘటిత పోరాటాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ మూడవ మహాసభలు శనివారం ఖమ్మం నగరంలో స్థానిక అంబేడ్కర్ భవన్ లో జరిగాయి. అంతకు ముందు జెడ్పి సెంటర్ నుండి అంబేడ్కర్ భవన్ వరకు మున్సిపల్ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్ ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఊడల కృష్ణ, తాటి నాగేంద్రబాబు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సమావేశంలో జైపాల్రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో శ్రమ దోపిడీ జరుగుతుందన్నారు. నగరాలు, పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దడంలో కీలక భూమిక పోషిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని ఆయన తెలిపారు. ప్రతి పారిశుధ్య కార్మికునికి నెలకు రూ. 26 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టంలో మున్సిపల్ కార్మికులను చేర్చకపోవడం శోచనీయమని, 20 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని సైతం ఇంకా నైపుణ్యత లేని వారిగా గుర్తించడం ఏమిటని జైపాల్రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు 20 రెట్లు వేతనాలు పెరిగినా మున్సిపల్ కార్మికులకు మాత్రం అందులో 50వ వంతు కూడా పెరగలేదని ఆయన తెలిపారు. మున్సిపల్ కార్మికుల పట్ల పాలక వర్గాలు వివక్షను ప్రదర్శిస్తున్నాయని ఆయన తెలిపారు. చాలా సందర్భాల్లో పని ఒత్తిడికి గురి చేస్తూ కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇది సరైంది కాదన్నారు. వైరాలో స్పెషల్ డ్రైవ్ క్రింద 55 మందిని తీసుకున్నారని వారికి మున్సిపల్ చట్టాలను వర్తింపజేయాలని ఆయన కోరారు. దసరా తర్వాత మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు, కనీస వేతన అమలు తదితర సమస్యల సాధనకు పోరాట కార్యాచరణ ప్రకటించనున్నట్లు జైపాల్రెడ్డి తెలిపారు. అనేక దశాబ్దాల పాటు ఏఐటియుసి నేతృత్వంలో పోరాడి సాధించుకున్న హక్కులకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆయన ఆరోపించారు. ఎనిమిది గంటల పని స్థానే పది గంటల పని విధానం తీసుకు రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ అనంతరం 43 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్ తదితరులు ప్రసంగించగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఏఐటియుసి నాయకులు వేము రాంబాబు, గారపాటి అశోక్, సిహెచ్ వెంకటేశ్వరరావు, కృష్ణ, బుర్రి ఉపేందర్, నాగేంద్రబాబు, వజీరిమియా, కృష్ణమూర్తి, రాయపూడి శ్రీను, చింతల శ్రీను, రవీందర్రెడ్డి, ఏబు, దయాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక

● కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర

● బతుకమ్మ సంబురాలతో కళకళలాడిన న్యూ లక్ష్మీపురం కెజిబివి పాఠశాల



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర అన్నారు. ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం కెజిబివి పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఉపాధ్యాయునులు, విద్యార్థినుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను అలంకరించి పాటలు, చప్పట్లతో సంబురాలను జరిపారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఔషధ గుణాలున్న పూలతో తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ వేడుకలు ఆడపడుచుల ఆనందోత్సవాలు, సమైక్యతకు నిదర్శనమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయునులు రాధ, సఫీయా భేగం, జ్యోతి, నాగమణి, కవిత, యాస్మిన్, సుకన్య, నిర్మల, నాగలక్ష్మి, ఉమాదేవి, సుజాత, సుమలత(తెలుగు), సుమలత (ఫిజిక్స్) స్వాతి, ఉమ, మాధవి, పిఈటి సునీత, ఎఎన్ఎం రేణుక, అనూష, విద్యార్థినులు పాల్గొన్నారు.







# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ అభివృద్ధి పనులపై మంత్రి రాజనర్సింహతో చర్చించిన కాట

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోగుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహని కలిశారు.దేవాలయ అభివృద్ధి పనులకు కావలసిన సదుపాయాలపై చర్చించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,గుమ్మడిదల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పురపాలక సంఘం ముట్టడి...

- రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు మరియు చేయూత పెన్షన్‌లు తక్షణమే పెంచాలి- వికలాంగులకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలి

యంఆర్పిఎస్ టౌన్ అధ్యక్షులు కొలకనూరి నిరంజన్



**నర్సంపేట సెప్టెంబర్ 20,(పీసీడబ్ల్యూ న్యూస్):** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పురపాలక సంఘం ముట్టడి పిలుపులో భాగంగా విఎచ్పిఎస్ యంఆర్పిఎస్ మరియు చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట (సీపీహెప్స్) ఆధ్వర్యంలో జరిగింది. నర్సంపేట టౌన్ అధ్యక్షులు కొలక నూరి నిరంజన్ మాదిగమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు 6000 రూపాయలను పెంచాలని అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత బీడీ కార్మికుల పెన్షన్లు 4000 రూపాయలు కండరాల క్షీణత కలిగిన వారికి 15000 రూపాయలు అమలు చేయాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ లు మంజూరి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.వికలాంగులకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తక్షణమే తీసుకువెళ్లాలని కోరడం జరిగింది.ధర్నా నిర్వహించిన అనంతరం పురపాలక సంఘం కమిషనర్ కి వినతి పత్రం అందించడం జరిగింది.కొడారి సదయ్య మాదిగ. లక్ష్మి. రజిత. స్వర్ణలత. సువర్ణ.వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం

- 'ఆపరేషన్ సింధూర్' పై చిత్రలేఖన పోటీలు - బహుమతులు



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగర బిజెపి అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. శనివారం రోటరీనగర్ ప్రభుత్వ పాఠశాలలో పేహల్గాం 'ఆపరేషన్ సిందూర్ పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధమ బహుమతి కె.సాయిశ్రీ(7వ తరగతి), ద్వితీయ బహుమతి టి. చరణ్ రాజ్ (10వ తరగతి), తృతీయ బహుమతి ఇ. వర్షిత (7 వ తరగతి) లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, అర్బన్ అధ్యక్షులు రామక్రిష్ణ, సుదర్శన్ మిశ్రా, ప్రవీణ్, అంజన్న, మణి, నీలిమ, రజినీ రెడ్డి పాల్గొన్నారు.

# పటాన్చెరువు డివిజన్లోని పలు కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో శనివారం ఉదయం పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించడం జరిగింది, ఈ సందర్భంగా కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించడం జరిగింది.డివిజన్ పరిధిలోని జెపి కాలనీలో ఇటీవల ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు భాస్కరరావు, జగదీష్, ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి తనిఖీ చేయడం జరిగింది.అనంతరం డివిజన్ పరిధిలోని శిశు మందిర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో సిసి రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింది

# సురభి పాఠశాల విద్యార్థుల ముందస్తు బతుకమ్మ సంబరాలు



**గంగాధర సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో గల సురభి పాఠశాల విద్యార్థులు శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చిన్నారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, ఆటలతో మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు."బతుకమ్మ తెలంగాణ ఆత్మ, ప్రకృతి సోయగాల ప్రతీక అలాగే బతుకమ్మ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన పండుగ అని, దీన్ని స్త్రీల పండుగ అని కూడా అంటారు. "బతుకమ్మ అంటే జీవం ఇచ్చే తల్లి అనే అర్థం. ఈ పండుగలో మహిళలు వివిధ రకాల పువ్వులతో (గున్నే మల్లె, గుమ్మడి, బంతి, తంగేడు, చామంతి మొదలైనవి) బతుకమ్మను అలంకరించి తొమ్మిది రోజులపాటు పాటలు పాడుతూ ఆడుతారన్నారు. పూలతో పూజించడం ద్వారా పర్యావరణానికి గౌరవం తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ పండుగలో గ్రామీణ సౌభ్రాతృత్వం, ఐక్యత ప్రతిబింబిస్తుందన్నారు. అలాగే తల్లులు, కూతుళ్లు, చెల్లెళ్ళు కలిసి ఉత్సాహంగా జరుపుకోవడం ద్వారా కుటుంబ బంధాలు బలపడతాయన్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ చివరి రోజు బతుకమ్మను చెరువులలో, కుంటలలో నిమజ్జనం చేస్తారు. ఇది ప్రకృతితో మమేకమవ్వడాన్ని సూచిస్తుందన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వీరేశం, వీరనర్సయ్య లు విద్యార్థులు, ఉపాధ్యాయినీలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంతోషాన్ని పంచుకున్నారు.పూల సోయగాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

# సెక్రెడ్ హార్ట్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు

- ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల సందడి.






**ఖమ్మం, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగను దానవాయిగూడెం కాలనీలోని సెక్రెడ్ హార్ట్ హై స్కూల్లో ఉత్సాహంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు . పాఠశాల ఆవరణమంతా పూలతో అలకరించబడగా , , ఉపాధ్యాయునిలు , విద్యార్థినులు రంగురంగుల దుస్తుల్లో, విద్యార్థులు, ఉపాధ్యాయునిలు కలిసి సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను తయారుచేసి వాటి చుట్టూ తిరుగుతూ.. బతుకమ్మ పాటలు పాడారు . పాఠశాల ఆవరణమంతా పండుగ శోభను సంతరించుకుంది. ఇది విద్యార్థులకు తమ సంస్కృతి , సంప్రదాయాలను పెద్దల నుంచి నేర్చుకోవడానికి మంచి అవకాశం కల్పించింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ స్టెఫీ మాట్లాడుతూ... ఈ బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు , ఇది ప్రకృతిని , జీవితాన్ని పూజించే పండుగ . మన సంస్కృతిని , వారసత్వాన్ని భావితరాలకు అందించడం చాలా అవసరం . విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు . ఈ వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక స్ఫూర్తిని , ఐకమత్యాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం ముగింపులో, సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు . ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో , ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా స్ఫూర్తి ప్రోగ్రాం,బతుకమ్మ వేడుకలు

- ముఖ్య అతిథిగా ఎంపీడీఓ సునీల్ రాజు, ప్రిన్సిపాల్ పి సునీత





**ఖానాపురం సెప్టెంబర్ 20,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఘనంగా స్ఫూర్తి మరియు బతుకమ్మ కానాపురం బుధరావుపేట మోడల్ స్కూల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన స్ఫూర్తి ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో శ్రీ సునీల్ విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు అందించారు. పండుగ సెలవులను ఎలా సద్వినియోగం చేసుకోవాలో, సమయాన్ని వృథా చేయకుండా చదువులో కృషి చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వివరించారు. ఆయన సందేశం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.తదుపరి ప్రసంగించిన ప్రిన్సిపాల్ శ్రీమతి పెరకా సునీత మేడం విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. కష్టపడి చదివితే ప్రతి ఒక్కరూ తమ కలల గమ్యాలను చేరుకోవచ్చని, క్రమశిక్షణ, కృషి మరియు పట్టుదల విజయానికి పునాది అని చెప్పారు.కనుల పండుగగా బతుకమ్మ వేడుకలుఆపై విద్యార్థులు బతుకమ్మ పండుగను ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలను సేకరించి సుందరంగా బతుకమ్మలను పేర్చి పాఠశాల ప్రాంగణంలో సంప్రదాయ పద్ధతిలో ఆడుతూ పాడుతూ పండుగను ఉత్సాహంగా జరిపారు. విద్యార్థులు తయారు చేసిన బతుకమ్మలలో అతి పెద్దది మరియు అందమైన బతుకమ్మలకు ప్రిన్సిపాల్ మేడం ప్రత్యేక బహుమతులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు బతుకమ్మ వేడుకలు పాల్గొని పాఠశాల వాతావరణాన్ని పండుగలా మార్చారు. పల్లె వాతావరణంలో సాంస్కృతిక పరంపరను కాపాడుకుంటూ విద్యార్థులకు ఆచారాలను పరిచయం చేసిన ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది.

# కొత్తూరు(సి) స్టేజి వద్ద ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభించిన మహబుబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయఅధికారి చాయరాజ్, సీరోలు ఎస్సై సంతోష్, సోసైటి సీఈఓ శ్రీమాన్



**సీరోల్ సెప్టెంబర్ 20(పి.సి.డబ్ల్యూ న్యూస్):**మండల కాంపల్లి సొసైటీ వారి ఆధ్వర్యంలో కొత్తూరు(సి) స్టేజి వద్ద ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభించిన మహబుబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్. ఈ కార్యక్రమం లో సీరోలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, సీరోలు ఎస్సై సంతోష్, మండల వ్యవసాయఅధికారి చాయరాజ్. సోసైటి సీఈఓ శ్రీమాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, మలిశెట్టి వేణు, పగడాల క్రిష్ణారెడ్డి, చిప్పరపల్లి వెంకన్న, రాయభారపు వినయ్ కుమార్, వీరిశెట్టి శ్రీను, మలిశెట్టి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి...



**సీరోల్(పి.సి.డబ్ల్యూ న్యూస్) సెప్టెంబరు 20:**మండలం డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్.రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మండలంలోని చింతపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి లు చేతుల మీదుగా చెక్కులను అందజేశారు.లబ్ధిదారుల వివరాలు భూక్య బిచ్చ 26500/-,మాలోత్ స్వాతి 24500/-,నారగాని శాంతమ్మ 40000/-,తోడుసు శ్రీను12500/-,వీరికి లబ్ధి చేకూరింది.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్,చింతపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల మహేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల రామకృష్ణ,చిర్ర అశోక్,గంధసిరి యాకయ్య, భూక్య భీంసాగర్, భూక్య సైదులు, తదితరులు పాల్గొన్నారు.


# వరంగల్ లేబర్ కాలనీలో జష్న్-యె-ఇద్ మిలాద్-ఉన్-నబీ మహోత్సవాలు




**వరంగల్, సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇస్లాం సమాజంలో ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే జష్న్-యె-ఇద్ మిలాద్-ఉన్-నబీ వేడుకలకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వరంగల్ లేబర్ కాలనీలో జల్సా ఘనంగా జరగనుందని నిర్వాహకులు తెలిపారు.హన్మకొండ మార్కజీ మీలాద్ కమిటీ సహకారంతో, లేబర్ కాలనీ మస్జిద్-ఏ-ఫలాహ్ కమిటీ మరియు యువకుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22వ తేదీ రాత్రి 9 గంటలకు, మస్జిద్-ఏ-ఫలాహ్ సమీపంలో ఈ మహా జల్సా ప్రారంభం కానుంది.కార్యక్రమానికి జనాబ్ అల్‌హాజ్ ఖాజా సిరాజుద్దీన్ సహాబ్ (మాజీ డిప్యూటీ మేయర్ GWMC, ప్రెసిడెంట్ మార్కజీ మీలాద్ కమిటీ) మరియు మస్జిద్-ఏ-ఫలాహ్ సదర్ గులాం రహ్మాన్ షరీఫ్ అధ్యక్షత వహించనున్నారు.**ముఖ్య అతిథులు:** హజ్రత్ అల్లామా మౌలానా జుల్ఫేఖార్ అలీ బర్కతి సహాబ్ (ఇమామ్ వ ఖతీబ్ సున్నీ రజ్వీ జామియా మస్జిద్, ముంబై)హజ్రత్ అల్లామా మౌలానా తర్జుమానే ఆహ్లే సున్నత్ ఖ్వాజా జాఫరుల్ అబిదీన్ సహాబ్ (వరంగల్)డా. సయ్యద్ మక్దూం మొహియుద్దీన్ ఖాద్రి సహాబ్ (వరంగల్ - తెలుగు ప్రసంగం) వీరు అందించే ధార్మిక ప్రసంగాలలో ప్రవక్త ముహమ్మద్ జీవనశైలి, ఆయన బోధనలు, మరియు అవి నేటి ప్రపంచానికి ఎంత ముఖ్యమో విశదీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్






**వాజేడు, సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జాతీయ స్థాయి కార్యక్రమం అయిన స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ ప్రత్యేక వైద్య నిపుణులతో ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం డాక్టర్ అరవింద స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ యోషిత,డాక్టర్ రాహిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ ప్రత్యేక వైద్య శిబిరం నందు 312 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేయడం జరిగినది.ఈ వైద్య శిబిరంలోని అసంక్రమిత వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి చికిత్స చేయడం జరిగినది.క్షయ వ్యాధిగ్రస్తులకు కూడా పరీక్షించి చికిత్స చేయడం,మానసిక రుగ్మతలు కలిగిన వారికి కూడా పరీక్షించి వైద్య సేవలు చేయడం జరిగినది.సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను అనుమానితులను గుర్తించి పరీక్షలు చేయడం,దంత సమస్య ఉన్న వారిని కూడా పరీక్షించి వైద్య పరీక్షలు చేయడం జరిగింది.ఈ విధంగా ఎనిమిది జాతీయ కార్యక్రమాలను ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షించి వైద్య సేవలు చేయుట జరిగింది.ఈ కార్యక్రమంలో ఎచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ, పిఎచ్ ఎన్ సంగీత గారు, నర్సింగ్ ఆఫీసర్, అనూష రమ, రమాదేవి ఏ ఎన్ ఎం శ్రీదేవి, శకుంతల, శారద, సుమలత ,రాజ్యలక్ష్మి ఎచ్ ఏ తిరుపతి, శ్రీను, జయంత్ లాల్,డిఈ ఓ నవీన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

**• రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు • జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించిన సీఎస్**




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జాతీయ రహదారుల నిర్మాణాలు అయ్యేలా పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్నారు. హైదరాబాద్ నుంచి సిఎస్, జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్ - డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ - మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎస్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సి.ఎస్. కె.రామకృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పలు జాతీయ రహదారుల నిర్మాణ పనులు భూ సేకరణ ఆలస్యం కావడం వల్ల పురోగతి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. నాగపూర్ - విజయవాడ ప్రాంతాలను కలుపుతూ వేసే ఎన్.హెచ్.163జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే మన రాష్ట్రంలో 278 కి.మీ వేయాల్సి ఉంటుందని, దీనికి అవసరమైన 1382 హెక్టార్ల భూ సేకరణకు ఇప్పటి వరకు 1184 హెక్టార్ల భూ బదలాయింపు పూర్తి చేశామని అన్నారు. కోర్టు కేసులలో సకాలంలో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించి స్టే తొలగిపోయేలా చూడాలని అన్నారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ ఉన్న ఆర్బిట్రేషన్ అవార్డు కేసులు పరిశీలించి త్వరగా డిస్పోజ్ చేయాలని అన్నారు. భూ సేకరణ అంశంలో రైతులను ఒప్పించేందుకు స్థానిక మంత్రివర్యులు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేసేందుకు నిధులు అందుబాటులో ఉన్నాయని, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జాతీయ రహదారుల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని సీఎస్ ఆదేశించారు. భూసేకరణ అంశంలో ఉండే చిన్న, చిన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి పనులు త్వరగా జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఎన్.హెచ్ 163జి పరిధిలో ఖమ్మం జిల్లాలో కోర్టు స్టే ముగిసినందున 12 కిలో మీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేసి, అక్టోబర్ చివరి నాటికి ఎన్.హెచ్.ఏ. కు భూ బదలాయింపు చేస్తామని అన్నారు. కొదుమూరులో పెండింగ్ ఉన్న 7.39 హెక్టార్ల భూ బదలాయింపు రాబోయే 10 రోజులలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. దివ్య, ఈఈ యుగేందర్, భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "స్మార్ట్ కిడ్జ్" లో బతుకమ్మ పూల సంబరాలు

**• చప్పట్లు, కోలాట నృత్యాలతో ఆడి పాడిన విద్యార్థులు**

**• తెలంగాణ పూలపండుగ బతుకమ్మలతో చిన్నారుల సందడి**







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పూలను దేవతగా భావించి పూజలు అందించే బతుకమ్మ పండుగ సంబరాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం చిన్నారుల ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులంతా సాంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మ వేడుకలలో హుషారుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పలురకాల పూలతో అందంగా పేర్చి తమ తమ ఇళ్ల నుంచి ప్రత్యేక వస్త్రధారణలతో పాఠశాలకు చేరుకొని బతుకమ్మలను ఉంచి వలయాకారంగా చప్పట్ల తాళాలతో, బతుకమ్మ గేయాలతో ఉత్సాహంగా పూల సంబురాలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకంగా పరిమితమైన ఈ సంబురాలను పాఠశాలలో అంబరాన్ని అంటేలా నిర్వహించారు. కోలాటం నృత్యాలతో పాఠశాలలో హోరెత్తించారు. ఔషధ గుణాలు కలిగిన పూలను అందంగా, నేర్పుగా బతుకమ్మలను పేర్చడంతో పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో వేడుకలలో మురిసిపోయారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. అనాది కాలంగా తెలంగాణ గౌరవ ప్రతిష్టలను బతుకమ్మ సంబురాలు ఇనుమడింప చేస్తున్నాయన్నారు. ఆడపడుచుల, చెరువుల పండగగా బతకమ్మ వేడుకలను ప్రకృతి రమణీయతతో ఈ ఉత్సవాలను ఇంటింటా నిర్వహించుకునే పూల సంబురం తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్నదని తెలిపారు. ఔషధ గుణాలున్న పూలతో 'ఎంగిలిపూల' బతుకమ్మతో మొదలుకొని 'సద్దుల బతుకమ్మ' దాకా తొమ్మిది రోజులపాటు పలు రకాల ఫలహారాలతో ఒకరికొకరు ఆత్మీయంగా, సమైక్యంగా ఉంటూ తమ ఆనందాలను పంచుకునే ప్రత్యేక సంబరాలు బతుకమ్మ వేడుకలలో అందరినీ ఉత్సాహంగా ఉంచుతున్నాయన్నారు. తమ పాఠశాలలో తెలంగాణ ప్రత్యేక సంబురం బతుకమ్మ వేడుకలను నిర్వహించడం తద్వారా మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఇసుక వనరులు, ఇతర గనుల వివరాల సర్వే రిపోర్టులు తయారుచేసి అందించాలి**

**డి.ఎస్.ఆర్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... జిల్లాలోని ప్రతి మండలం వారీగా గ్రామీణ ప్రాంతాల పరిసరాలలో అందుబాటులో ఉన్న ఇసుక వనరులు, ఇతర గనుల వివరాలకు సంబంధించిన సర్వే రిపోర్టులు తయారు చేసి పకడ్బందీగా అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ రవాణా అంశంలో నియంత్రణ సాధించాలని, పత్రికలలో రెగ్యులర్ గా అక్రమ ఇసుక, మట్టి రవాణాపై వార్తలు వస్తున్నాయని, పెద్దగా స్పందన ఉండటం లేదని, దీనిని వెంటనే సవరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక, మట్టి రవాణా కోసం జారీ చేసిన అనుమతులను సమీక్షించుకొని నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూడా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుతుందని, మనం జారీ చేసిన అనుమతులు మేరకే ఇసుక రవాణా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు పెంచాలని అన్నారు. అక్రమాల నియంత్రణకు పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులు రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. ఏ. శ్రీనివాస్, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, టి.జి.ఎం.డి.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీకాలు మంచి ఆరోగ్యానికి భరోసా

**• జిల్లాలో సమగ్ర టీకా కవరేజీ వంద శాతం పూర్తి చేయాలి**

**• జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి**







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** టీకాలు మంచి ఆరోగ్యానికి భరోసా అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. శనివారం ఖమ్మం (అర్బన్), మంచుకొండ పి.హెచ్.సి. పరిధిలోని రస్తోగినగర్ అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన సార్వత్రిక టీకాల కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి ఆకస్మికంగా తనిఖీ చేసి లబ్ధిదారుల డ్యూ లిస్ట్ ను పరిశీలించి అర్హులైన పిల్లలు, తల్లులు టీకాలు పొందుతున్నారా.. అనే అంశాన్ని సమీక్షించారు. అనంతరం పి.హెచ్.సి. వ్యాక్సిన్ రిఫ్రిజిరేటర్లను పరిశీలించారు. ఐస్ ప్యాక్స్ నాణ్యతను పరిశీలించి, టీకాలు భద్రంగా నిల్వచేసి వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఏ నెలలో ఏ యే టీకాలు పిల్లలకు ఇస్తున్నారో వాటి గురించి, తద్వారా ప్రాణాంతకమైన వ్యాధుల నుండి టీకాలు పిల్లల్ని ఎలా కాపాడాలో, రోగ నిరోధక శక్తిని ఎలా పెంపొందిస్తాయో తల్లిదండ్రులకు తప్పక తెలియజేయాలని సూచించారు. జిల్లాలో సమగ్ర టీకా కవరేజీ వంద శాతం కవర్ చేయాలనీ సూచించారు. సిబ్బంది సమయపాలన, క్రమశిక్షణతో పాటు రికార్డుల నిర్వహణ చురుగ్గా చేయాలన్నారు. సమాజంతో మమేకమై వైద్య ఆరోగ్య సేవలు అందించాలని డిఎం అండ్ హెచ్ఓ తెలిపారు.

# ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ



**హన్మకొండ సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ సుబేదారి లోని కాకతీయ విశ్వ విద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాని కి ప్రతీక బతుకమ్మ పండుగ అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. కులం, మతం, బీద, గొప్ప అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్క మహిళ కలిసి మెలిసి ఆడుకునే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు. దేవుడిని రోజు పూలతో పూజిస్తామని, దేవుడిని పూజించే పూలనే పూజించే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. ఆడపిల్లల మనసుకు దగ్గరగా ఉండే పండగ బతుకమ్మ అని ఈ రోజు కళాశాలలో విద్యార్థునులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎంపీ వెల్లడించారు. విద్యార్థులు కన్న కలలు, సాధించాలనే పట్టుదలతో ముందుకు వెళితే అది మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. మన ఓరుగల్లు మహిళల ధైర్య సాహసాలకు తెగువకు నిలయమని అన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క - సారక్క, చాకలి ఐలమ్మల వారసులుగా మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేయాలని అప్పుడే విజయం వారి సొంతం అవుతుందని అన్నారు. మన వరంగల్ జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారుల్లో మహిళలు ఎక్కువగా ఉంటారని తెలిపారు. మీ భవిష్యత్ మీ చేతిల్లోనే ఉందని, కృషి పట్టుదలతో చదివి మీ కుటుంబానికి, సమాజానికి దేశానికి గర్వకరణం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ రామచంద్రం, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే శంకర్

**• నిండు నూరేళ్లు వర్ధిల్లాలి... మరిన్ని సామాజిక సేవలు అందించాలి.**

**షాద్ నగర్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కాంగ్రెస్ యువ నేత అందరి ఆత్మీయ నేస్తం జెట్ట మహేందర్ కు షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించారు. సామాజిక బాధ్యత మరిన్ని సేవలు అందించేందుకు యువత ముందుకు రావాలన్నారు. జన్మదినశుభాకాంక్షలు సేవాకార్యక్రమాల్లో చేపట్టాలని సూచించారు.

# ఎలికట్ట అంబా భవాని మాతా నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

**• ఎంపీలు, డీకే అరుణమ్మ ను" ఈటెల రాజేందర్ ను కలిసి ఆహ్వానించిన బీజేపీ నాయకులు • ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**షాద్ నగర్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :**దేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఎలికట్ట శ్రీ అంబా భవాని మాతా దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఆలయ చైర్మన్ పాలకవర్గం తో కలిసి బీజేపీ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ఎంపీ లు డీకే అరుణమ్మ కి " మరియు ఈటెల రాజేందర్ గారికి ఆహ్వాన పత్రికలు అందజేసి వారిని నవరాత్రి ఉత్సవాలలో తప్పకుండా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసినట్టు తెలియజేశారు



# కౌటిల్య స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**హన్మకొండ సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యు న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 58 వ డివిజన్ లో గల వికాస్ నగర్ లోని కౌటిల్య ద స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా చేసుకున్నారు. ఐదు అడుగుల బతుకమ్మను విద్యార్థులు తయారుచేసి విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి, కోలాటం ఆడి బతుకమ్మ పాటలు పాడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ కేవలం తెలంగాణ రాష్ట్రం లో జరిగే అతిపెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ అని, దీనిని అశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి మొదలు 9 రోజులపాటు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అశోక్ రెడ్డి, డైరెక్టర్ వర్మ, ప్రిన్సిపల్ శాలిని, అంజని, అనిత, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా

# ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దివ్య క్షేత్రం...








- సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా,కన్నుల పండుగగా జరగనున్న నవరాత్రోత్సవాలు
- భవాని దీక్ష స్వీకరణ కోసం వేలాదిగా తరలివస్తున్న భక్తుల తో కళ కళ లాడుదుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం..
- ఈ నెల 29న సద్దుల బతుకమ్మ,30న పల్లకి సేవ మరియు దుర్గాష్టమి, అక్టోబర్ 1న మహార్నవమి, 2న విజయదశమి.
- ప్రతిరోజు రాత్రి 7 గంటలకు అమ్మవారి అవతార వైభవం పై ప్రవచనం,9 గంటలకు దాండియా
- ప్రతి రోజు రాత్రి 10 గంటల నుండి అమ్మవార్ల మహాభిషేకం, అలంకరణ, ఉదయం 8 గంటలకు మహాహారతి
- ఉత్సవాలలో పాల్గొననున్న శ్రీ బండి సంజయ్ కుమార్, కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి,
- శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల కోసం శరవేగంగా ముస్తాబవుతున్న మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంపై ప్రత్యేక కథనం.

**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్20(పీసీడబ్ల్యూ న్యూస్):** దసరా నవరాత్రి ఉత్సవాలకు సమయం ఆసన్నమైంది. కరీంనగర్ లో కొలువుదీరిన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల వేడుకలకోసం ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలయంతో పాటు దేవాలయ పరిసరాల వీధులన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నయి.శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో ఈనెల 22 నుండి ప్రారంభమవుతున్న శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు అక్టోబర్ 2వతేదీ వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రతతో, అంగరంగవైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్త భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయానికి వచ్చే రహదారులను ఆకట్టుకునే విద్యుద్దీపాల అలంకరణల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు.భక్తులకు కొంగుబంగారం... కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లుశ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులు. నవరాత్రి సమయంలో అమ్మవారిని దర్శిస్తే సర్వ శుభాలను, ఐహిక సుఖాలతో పాటు మోక్షాన్ని పొందవచ్చని శాస్త్ర వచనం. ఈ నవరాత్రి రోజులలో శ్రీ మహాశక్తి దేవాలయం ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుంది. ముఖ్యంగా ప్రతి ఏటా దేవాలయంలో అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు ఇప్పటికే మొదలయ్యాయి. వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 రోజుల కోసం నవరాత్రి దీక్షను ప్రతి ఏటా స్వీకరిస్తు నియమనిష్ఠలతో అమ్మవారిని సేవిస్తూ, తరిస్తున్నారు. నవరాత్రోత్సవాలలో భవాని దీక్ష చేపట్టి అమ్మవారిని భక్తితో కొలిస్తే ఎలాంటి బాధనుంచైనా ఉపశమనం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం ఇక్కడికి వచ్చే భక్తులలో ఉంది. అందుకే దేవాలయ ప్రారంభం నుండి మొదలుకొని నేటి వరకు ఇక్కడ భవాని దీక్ష చేపట్టే భక్తులు గణనీయంగా పెరిగిపోయారు. స్త్రీ, పురుష బేధములు లేకుండా అందరూ ఆచరించే విశిష్ట భవానీ దీక్ష కోసం కరీంనగర్ జిల్లాతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల నుండి శ్రీ మహాశక్తి దేవాలయానికి ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారి మాలాధారణ కోసం, ఉత్సవాల కోసం తరలివచ్చె అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ఏ రోజు ఏ అవతారంలో, ఏ అలంకరణలో దర్శనమివ్వనున్నారంటే ....22వ తేదీ, సోమవారంశ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారం – ఉదయం 8 గం.లకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పూజ, స్వస్తి పుణ్యహవాచనం, గణపతి పూజ, మాతృకపూజ, నాంది, ఆంకురారోపణము, అఖండ దీపారాధనము, సర్వతోబధ్రమండలం, అమ్మవారికి ప్రతిరోజు చతుషష్టి ఉపచారపూజ, మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగం. సాయంత్రం 6 గం.లకు శ్రీ మహాదుర్గా అమ్మవారికి ఫలపంచామృత అభిషేకం23తేదీ, మంగళవారం శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) అవతారం ఉదయం 8 గం.లకు శ్రీ గాయత్రీ దేవి పూజ–అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ. ఉదయం 9 గంటలకు సౌందర్యలహరి, కనకధారా స్తోత్ర పారాయణం... సాయంత్రం 6 గం.లకు లింగార్చన... 24 తేదీ, బుధవారం,శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారంఉదయం 8 గం.లకు శ్రీ అన్నపూర్ణాదేవి పూజ , అమ్మవారికి శాకాంబరీ అలంకరణ. సాయంత్రం 6 గం.లకు 108 రకాల నైవేద్యాల సమర్పణ 25తేదీ, గురువారం ఉదయం 8 గంటలకు శ్రీ కాత్యాయని దేవి (కూష్మాండ ) పూజ, అమ్మవారికి పండ్లతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు శ్రీ మహా దుర్గా అమ్మవారికి పుష్పాభిషేకము...26తేదీ, శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ మహాలక్ష్మి దేవి (స్కంద మాత) పూజ, రూపాయల(కరెన్సీ) తోఅలంకరణ.సాయంత్రం 6 గం.లకు సామూహిక కుంకుమ పూజలు , తామర పువ్వులతో లక్ష్మి సహస్ర నామార్చన. 27తేదీ శనివారం ఉదయం 8 గంటలకు శ్రీ లలితాదేవి (కాత్యాయని) పూజ, అమ్మవారికి గాజులతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు లలితాసహస్రనామ పారాయణం. 28తేదీ ఆదివారం శ్రీ మహా చండీ దేవి – (కాళరాత్రి) పూజ, అమ్మవారికి సూర్య ప్రభ అలంకరణ..సాయంత్రం 6 గం.లకు విష్ణు సహస్ర నామ పారాయణం. 28వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు మూలా నక్షత్రం. శ్రీ సరస్వతి దేవి (మహాగౌరీ) పూజ, అమ్మవారికి పూలతోఅలంకరణ, విద్యార్థులచే సరస్వతి పూజ మరియు పుస్తక పూజ సాయంత్రం 6 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ పూజలు.30 వతేదీ మంగళ వారం ఉదయం 8 గంటలకు శ్రీ దుర్గా దేవి (సిద్ధి రాత్రి) పూజ, (దుర్గాష్టమి) అమ్మ వారికి రత్నాలు, దీపాలతో అలంకరణ, సాయంత్రం 6 గంటలకు అమ్మవారి పల్లకి సేవ, శ్రీ రతన్ కుమార్ శిష్య బృందం చే శాస్త్రీయ ఆలయ నృత్యాలు..అక్టోబర్ 1వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు శ్రీ మహిషాసుర మర్ధిని దేవీపూజ, (మహార్నవమి), రుద్ర సహిత చండీ హెూమము.సాయంత్రం 7 గంటలకు మహిషాసుర సంహారం 2వ తేదీ ఉదయం 8 శ్రీ రాజరాజేశ్వరి దేవి పూజ,(విజయదశమి), శమీ పూజ.ఉదయం 9 గంటల నుండి వాహన పూజలు ప్రారంభం..అలాగే నవరాత్రి రోజులలో ప్రతిరోజు రాత్రి 7 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో బ్ర.శ్రీ. డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ చే " అమ్మవారి అవతార వైభవం"ప్రవచనం, రాత్రి 9 గంటలకు అమ్మవారి సన్నిధానంలో దాండియా కార్యక్రమం నిర్వహించనున్నారు.నవరాత్రుల్లో ప్రతిరోజు అమ్మవారి దర్శనం సర్వ కష్ట నివారణం, మహాపుణ్యదాయకం అయినందున సమస్త హిందూ బంధువులందరూ నవరాత్రి ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని జగదాంబ మూర్తుల కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.






# బతుకమ్మ: ప్రకృతి, స్త్రీ శక్తికి నిలువెత్తు రూపం

### బతుకమ్మ: తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం

**వాజేడు,సెప్టెంబర్20(పీసీడబ్ల్యూ న్యూస్):** బతుకమ్మ పండుగ, తెలంగాణ సంస్కృతికి ఒక గొప్ప ప్రతీక. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల జీవనశైలి, ప్రకృతితో వారికున్న అనుబంధం, స్త్రీలకు వారు ఇచ్చే గౌరవం, సామాజిక ఐక్యతకు నిదర్శనం. పురాణాల కంటే, ఈ పండుగ వెనుక ఉన్న మానవతా విలువలు, సహజసిద్ధమైన ఆచారాలే దీనికి ప్రత్యేకతను తెచ్చాయి. **బతుకమ్మ చరిత్ర: పురాణాల వెలుపల వాస్తవాలు** బతుకమ్మకు ఒకే ఒక్క పురాణ కథ లేదు. కానీ, దీనిని జీవనానికి, ప్రకృతికి సంబంధించిన పండుగగా భావిస్తారు. "బతుకమ్మ" అంటే "బతుకు ం అమ్మ" (జీవితానికి తల్లి). ఇది స్త్రీని, ఆమె జీవన శక్తిని గౌరవించే పండుగ. **ప్రకృతి ఆరాధన:** ఈ పండుగ పూర్తిగా ప్రకృతితో ముడిపడి ఉంది. వర్షాకాలం ముగిసిన తర్వాత, నదులు, చెరువులు నీటితో నిండి ఉంటాయి. పొలాలలో రకరకాల పువ్వులు వికసిస్తాయి. ప్రత్యేకంగా గునుగు, తంగేడు వంటి పువ్వులు ఈ కాలంలోనే ఎక్కువగా లభిస్తాయి. ఈ పువ్వులను పేర్చి, బతుకమ్మను తయారు చేసి, నీటిలో వదలడం ద్వారా ప్రకృతికి, భూమికి తిరిగి సమర్పణ చేయడం అనేది ఈ పండుగలోని ముఖ్య ఉద్దేశ్యం. ఇది భూమి సారవంతాన్ని, జీవన చక్రాన్ని గౌరవించడం. **స్త్రీ సాధికారత:** బతుకమ్మ పండుగ మహిళలకే ప్రత్యేకమైనది. ఈ తొమ్మిది రోజులు వారు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పాడటం, ఆడటం, నైవేద్యాలు పంచుకోవడం వంటివి చేస్తారు. ఇది స్త్రీలకు ఒక వేదిక, వారిని గౌరవించే, వారికి ప్రాధాన్యతనిచ్చే పండుగ. **పునరుజ్జీవనం:** ఒక కథనం ప్రకారం, బతుకమ్మ అనేది సతి లేదా గౌరీదేవి తిరిగి బతికి వచ్చినందుకు చేసుకునే పండుగ. సతి యజ్ఞగుండంలో ఆత్మహత్య చేసుకున్న తర్వాత, ఆమె తిరిగి పార్వతిగా జన్మించడం ఈ పండుగకు ఒక ప్రతీక. ఇది మరణం తర్వాత జీవితాన్ని, పునరుజ్జీవనాన్ని తెలియజేస్తుంది. **ఆంధ్రలో బతుకమ్మ ఎందుకు చేసుకోరు?** బతుకమ్మ పండుగ తెలంగాణకే ప్రత్యేకమైనది. దీనికి కొన్ని చారిత్రక, సాంస్కృతిక కారణాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో దసరా నవరాత్రులు, దుర్గాపూజ, బతుకమ్మను పోలిన ఇతర పండుగలు ఉన్నా, బతుకమ్మ పండుగకున్న ప్రత్యేక ఆచారాలు, పాటలు, సంప్రదాయాలు తెలంగాణకే పరిమితం. ఇది ఆ ప్రాంత ప్రజల జీవనశైలి, సంస్కృతి, పువ్వులు, ప్రకృతితో ఉన్న అనుబంధానికి సంబంధించిన పండుగ. **9 రోజులు ఎందుకు ఆడుతారు?** బతుకమ్మను 9 రోజులు ఆడటం అనేది నవరాత్రుల సంప్రదాయంలో భాగం. నవరాత్రులు అంటే దుర్గాదేవిని 9 రూపాలలో పూజించడం. అదేవిధంగా, బతుకమ్మ పండుగలోనూ ప్రతిరోజు ఒక ప్రత్యేకమైన పేరుతో బతుకమ్మను పూజిస్తారు. ప్రతిరోజు ఒక రకమైన నైవేద్యం పెడతారు. ఈ 9 రోజుల పండుగ ప్రకృతి, పూలు, స్త్రీల మధ్య బంధాన్ని తెలియజేస్తుంది. **9 రోజులు, వాటి ప్రత్యేకతలు:** 1. ఎంగిలి పూల బతుకమ్మ (మొదటి రోజు): పండుగ మొదలవుతుంది. అటుకులు, బెల్లం, నువ్వులతో నైవేద్యం తయారు చేస్తారు. 2. అలిగిన బతుకమ్మ (రెండో రోజు): ఈ రోజు ప్రత్యేకమైన నైవేద్యం ఉండదు. 3. ముద్దపప్పు బతుకమ్మ (మూడో రోజు): ముద్దపప్పుతో నైవేద్యం చేస్తారు. 4.నాన బియ్యం బతుకమ్మ (నాలుగో రోజు): నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లంతో నైవేద్యం. 5. అట్ల బతుకమ్మ (ఐదో రోజు): అట్లు, అప్పాలు నైవేద్యంగా పెడతారు. 6.అలిగిన బతుకమ్మ (ఆరో రోజు): ఈ రోజు కూడా పెద్దగా నైవేద్యం ఉండదు. 7. వేపకాయల బతుకమ్మ (ఏడో రోజు): వేపకాయలంత చిన్నగా, గుండ్రంగా ఉండే అప్పాలను నైవేద్యంగా చేస్తారు. 8. వెన్నముద్దల బతుకమ్మ (ఎనిమిదో రోజు): వెన్న, నువ్వులు, బెల్లంతో చేసిన ఉండలు నైవేద్యంగా పెడతారు. 9.సద్దుల బతుకమ్మ (తొమ్మిదో రోజు): పండుగలో ఇది చివరి రోజు. ఐదు రకాల సద్దులు (అన్నం రకాలు) నైవేద్యంగా చేస్తారు. ఈ రోజు బతుకమ్మలను తీసుకెళ్లి చెరువులో వదులుతారు. **బతుకమ్మ ఎలా ఆడాలి, ఎలా ఆడకూడదు? బతుకమ్మ ఆడటం: వృత్తాకారంలో నిలబడటం:** మహిళలు బతుకమ్మలను మధ్యలో పెట్టి, వాటి చుట్టూ వృత్తాకారంలో నిలబడి పాటలు పాడతారు. **చప్పట్లు కొట్టడం:** పాట పాడుతూ, ఒకరి చేతిలో మరొకరు చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా వలయాకారంగా కదులుతారు. **పాటలు:** బతుకమ్మ, గౌరమ్మ, ప్రకృతి, కుటుంబం గురించి పాటలు పాడుతారు. ఈ పాటలు తరతరాలుగా వస్తున్నవి. **బతుకమ్మ ఆడకూడని పద్ధతులు: అగౌరవం:** బతుకమ్మను గౌరవంగా, పవిత్రంగా పూజించాలి. ఆటలు ఆడుతున్నప్పుడు అసభ్యకరంగా లేదా అగౌరవంగా ప్రవర్తించకూడదు. **కాలుష్య పదార్థాలు:** ప్లాస్టిక్ లేదా కాలుష్య పదార్థాలను ఉపయోగించకూడదు. పండుగలో సహజసిద్ధమైన పువ్వులు, వస్తువులను మాత్రమే వాడాలి. ఇది పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పండుగ. **పురాణాలలో ప్రస్తావించని విషయాలు:** బతుకమ్మ పండుగను మతపరమైన పండుగగా మాత్రమే చూడకూడదు. దీనికి అనేక సాంఘిక, పర్యావరణపరమైన కోణాలు ఉన్నాయి. **సామాజిక సమైక్యత:** బతుకమ్మ ఒక గ్రామీణ పండుగ. ఇక్కడ కుల, మత, వర్గ భేదాలు ఉండవు. అందరూ కలిసి ఆడతారు, పాటలు పాడుతారు. ఇది సమాజంలో సమైక్యతను, సోదరభావాన్ని పెంచుతుంది. **పర్యావరణ స్పృహ:** బతుకమ్మను నీటిలో వదలడం పర్యావరణ పరిరక్షణను తెలియజేస్తుంది. పువ్వులు నీటిలో కలిసి, చేపలకు ఆహారంగా మారి, నీటి కాలుష్యాన్ని కొంతవరకు తగ్గించగలవు. **ఆరోగ్య ప్రయో జనాలు:** ఈ పండుగలో ఆడే ఆటలు, పాటలు స్త్రీలకు శారీరక, మానసిక ఆరోగ్యం ఇస్తాయి. పాటలు పాడటం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది, ఆటలు వ్యాయామంలా పని చేస్తాయి.బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదు, తెలంగాణ ప్రజల సంస్కృతికి, సహజసిద్ధమైన జీవనానికి, ప్రకృతికి ఉన్న అనుబంధానికి ప్రతీక. ఇది ఒక గొప్ప సాంస్కృతిక వారసత్వం.



– వార్త రచయిత జనగాం ప్రసాద్ రావు (పూసూరు) ఫోన్: 76720 82695

# సుజాత విద్యానికేతన్‌లో బతుకమ్మ వేడుకలు

**హన్మకొండ సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యు న్యూస్):** 66 వ డివిజన్ కేంద్రం లోని సుజాత విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ముఖ్య అతిథులుగా గరిగే కవిత సూపర్డెంట్ అటవీ శాఖ గౌరవ అతిథులుగా గరిగే సరిత ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ ఆత్మీయ అతిథులుగా కుమారి డాక్టర్ బిట్ల నాగజ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు కవిత మాట్లాడు తూ మన సుజాత విద్యాని కేతన్ పాఠశాల చదువుతో పాటు సహా పార్టీ అంశాలపై పర్యావరణ పరిరక్షణపై శిక్షణ ఇస్తుందని ఇలాంటి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ఆల వాలమైన అనేక పండుగ లను మన పాఠశాలలో జరుపుకోవడం ఈ బతుకమ్మ పండుగ వేడుకలకు నన్ను ముఖ్య అతిథిగా పిలవడం గర్వంగా ఉందని విద్యార్థులు చక్కగా చదువుకుని మన సంస్కృతి సాంప్రదాయాల ను కాపాడాలని తల్లి దండ్రులు విద్య నేర్పిన గురువుల పట్ల సర్వదా కృతజ్ఞతగా ఉండాలని తెలిపినారు. మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలన్నీ కూడా ప్రకృతితో మమేముక్తమై ఉన్నాయని మన తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల అతి పెద్ద పండుగ బతుకమ్మ సామాజిక అనుబంధాన్ని పెంచేది గా ఉంటుందని తొమ్మిది రోజులు మహాలయ అమావాస్య నుండి మొదలుకొని దుర్గాష్టమి వరకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క తీరుగా బతుకమ్మను రకరకాల పూలతో గోపురం పేర్చి నడుమ పసుపు ముద్దతో గౌరమ్మను చేసి ఆటపాటల తో సంబరంగా జరుపుకునే వేడుక మన బతుకమ్మ పండుగ అని చివరి రోజు




సద్దుల బతుకమ్మ గా పూజించి చెరువులు కాలువలు నీటి ప్రదేశాలలో ఆడి పాడి ఆరోజు చేసిన పిండి తీపి పదార్థములను వాయనంగా ఒకరికొకరు ఇచ్చుకొని చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుంది. తంగేడు పూలు గుంగు పూలు, కట్ల పూలు, బంతిపూలు, చేమంతి పూలు, ప్రకృతిలో లభించే రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా వర్షపు నీటితో నిండిన చెరువులు కాలుష్యం కాకుండా అందులో నివసించే జల చరములకు హాని కలగకుండా ఈ పూల ద్వారా నీటిని శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపినారు. తద్వారా మన భారతీయ సనాతన ధర్మంలో భూత దయ అన్ని ప్రాణులను ఆదరించాలని భావనతో ఈ పండుగ ఉంటుందని తెలిపినారు. గౌరవ అతిథులు గరిగే సరిత మాట్లాడుతూ ఈ బతుకమ్మ వేడుకలో పాల్గొనడం చాలా ఆనందం గా ఉందని విద్యార్థులంద రూ రకరకాల పూలతో పేర్చుకు వచ్చిన బతుకమ్మ లతో మరియు విద్యార్థులం దరూ రకరకాల సంప్రదాయ దుస్తులతో చూడచక్కగా బతుకమ్మలు ఎంత అందంగా ఉన్నాయో అంత అందంగా ఉన్నారని ఈ బతుకమ్మ పండుగ చోళ వంశపు రాజు ధర్మాంగదు



డు కాలంలో ప్రారంభ మైనట్లుగా చరిత్రకారులు భావిస్తున్నారని అప్పటి నుండి మన ఆడబిడ్డల పండుగగా జరుపు కుంటున్నామని శరత్ కాలంలో వచ్చే ఈ పండుగ పార్వతి దేవికి కృతజ్ఞతలు తెలుపుతూ మాతృ దేవతలకు జీవం పోయడం లా ఉంటుందని పాడి పంటలు ఇంటికి చేరి రైతులందరూ సుఖ సంతోషాలతో ఉంటారని ఈ బతుకమ్మ పండుగ ప్రారంభం నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రారంభ మవుతాయ ని ఆ దేవి ఆశీస్సులు మనందరి పై ఉండాలని పూర్వ విద్యార్థిగా గౌరవ అతిథిగా నన్ను ఆహ్వానించి మన రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపినారు మరో ఆత్మీయ అతిథి డాక్టర్ బిట్ల నాగజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభకు గురువులు సాన పెడతారని మీరంతా చక్కగా చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ ఈ డిజిటల్ యుగంలో కృత్రిమమైన ప్లాస్టిక్ కాగితపు బతుకమ్మలు తో పండుగ నిర్వహించుకోవడం జరుగుతున్నదని ఇది పర్యావరణానికి హాని జరుగుతుంది కాబట్టి మన పాఠశాల పర్యావరణ మిత్ర పాఠశాల కావున విద్యార్థులు అందరూ కూడా ప్రకృతిలో లభించే పూలతోటే బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆ పార్వతీ అమ్మవారి ఆశీస్సులు మీ అందరిపై ఉండాలని తెలిపినారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు అతిథులు ఉపాధ్యాయులు సుమారు 200 బతుకమ్మలతో బతుకమ్మ పాటలతో కోలాటాలతో పాఠశాల ప్రాంగణంలో ఆడి పాడి సంబరాలు చేసుకోవడం జరిగినది. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీ నారాయణ ఉపాధ్యాయు లు జూపాక నాగరాజు ఏ వెంకట్, అచ్యుత్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు ఈ. ప్రవీణ్ సి హెచ్. సంధ్య, సుచిత్ర రాధా కుమారి, సబిహా సరిత ప్రవళిక దేవిక గీత తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

### రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లో 15 చెక్ పోస్టుల ఏర్పాటు, నిరంతర పర్యవేక్షణ: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యా న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటుచేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ద్వారా పోలీస్, మైనింగ్, తదితర శాఖల సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని అధికారులకు ఆదేశించారు. చెక్ పోస్టులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర నుంచి ఇసుక రవాణా చేసిన వాహనాలపై కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై స్థానిక పోలీసుల పెట్రోలింగ్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ అధికారుల నిరంతరం నిఘాతో పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలని సూచించారు. జిల్లా, రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన 15 చెక్ పోస్టులలో సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.



# ఆర్బిట్ ఇ -టెక్నో పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**హన్మకొండ సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యు న్యూస్):** హసన్ పర్తి మండలం లోని ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఇ -టెక్నో పాఠశాల లో శుక్రవారం సాయంత్రం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి మరియు పాఠశాల డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి లు తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు కలిసి బతుకమ్మలను పేర్చి, పాఠశాల ప్రాంగణంలో ఆట పాటలతో, దాండియా నృత్యాలతో సందడిగా జరుపుకున్నారు. అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చెట్టిరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ కేవలం తెలంగాణ రాష్ట్రంలో జరిగే అతిపెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ దీనిని అశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి మొదలు 9 రోజుల పాటు జరుపు కుంటారు. మన పెద్దలు పాటించేటటువంటి సాంప్రదాయ పద్ధతుల వెనుక అనేకమైన శాస్త్ర విజ్ఞానం దాగి ఉంది. ఈ బతుకమ్మ రకరకాల పూలతో తయారు చేసి, తొమ్మిది రోజులు తొమ్మిది నైవేద్యాలతో పూజించి నీటిలో నిమజ్జనం చేయడం వలన వాటిలో ఉండే ఔషధ గుణాలు నీటిని పరిశుభ్రం చేస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ వాసు దేవరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మధుకర్, సారంగపాణి, జావిద్ ఖాన్, వెంకటేష్, రాజేష్, శివ, రాహుల్ రాజ్, మహేష్, చంద్ర మోహన్, మురళీ కృష్ణ, ప్రశాంత్, శ్రీనివాస్, అబ్దుల్ ఖాన్, సాయి కళ్యాణ్, కళ్యాణి, వహీదా బేగం, షర్మిల, స్వర్ణలత, రూపా దేవి, శ్వేతా రెడ్డి, శ్వేత, ప్రవళిక, కళ్యాణి రజిత, రాధిక మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యార్థులు తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలి






### • జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి సాంబశివరావు

**హన్మకొండ సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యు న్యూస్):** జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు శనివారం నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (బాలికల) నందు నిర్వహించిన స్ఫూర్తి కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యల పై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చు కున్నట్లయితే మంచి పౌరులుగా తయారవు తారని తెలిపారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని అన్నారు. భావ వ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్క బద్ధమైన ఆలోచనలు ఉండాలని, సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలి కానీ, మానసిక ఒత్తిడికి గురి కాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుం డా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవ గాహన కలిగి పాటించాలని సూచించినారు. సమయ స్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లి దండ్రుల, ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట డాక్టర్ అరుణ్ చంద్ర, ఎంఎల్ హెచ్పి డాక్టర్ శ్రవణ్ కుమార్ మరియు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, సిసి నాగరాజ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బతుకమ్మ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడు తూ అన్ని శాఖల అధికారులు సమన్వయం తో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందో బస్తు లో ఉండాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**యాదాద్రి సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గ్రామీణ వైద్యుల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన అధ్యక్షుడిగా అంకం శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శిగా సుల్తాన్ శ్రీనివాస్,కోశాధికారి చింతకింది కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులు చింతకింది చంద్రశేఖర్,గోట్టి పాములు నర్సింహులు,గౌరవ అధ్యక్షులు చింతకింది మురహరి (రాష్ట్ర ఇసి నెంబర్),గౌరవ సలహాదారులు మొరిగాడి లక్ష్మయ్యగౌడ్, చింతకింది వెంకటయ్య, సహాయ కార్యదర్శి అంకం పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామీణ వైద్యుల నూతన కమిటీని పలువురు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

